గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఉజ్జల్ భూయాన్

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీమతి. పి.మాధవి దేవి

రిట్ పిటిషన్ నెంబరు.18540/2020

ఉత్తర్వు: (*గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఉజ్జల్ భుయాన్ ద్వారా వెలువరించబడినది*)

భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 226 క్రింద ఈ పిటిషన్ను దాఖలు చేయుట ద్వారా, సంగారెడ్డి, లోక్ ఆదాలత్ 12-09-2015న జారీ చేసిన అవార్డును రద్దు చేయుటకు పిటిషనరు కోరుకున్నారు, మరియు రామచంద్రాపురం, పోలీసు స్టేషన్లో నమోదు చేయబడిన క్రైమ్ నెంబరు.609/2014లో, దర్యాప్తు కొనసాగించవలెనని ప్రతివాదులు 1 మరియు 2లను ఆదేశించవలెనియు కోరినారు.

2. కూకట్ పల్లి శాఖ, కర్ణాటక బ్యాంకు అధికారులతో కుమ్మక్కై మరియు కుట్ర పన్ని, ప్రతివాది నెంబరు 5 మరియు ఇతరులు, పిటిషనరు నెం.1/అనూ ఫార్మా శ్రీ ప్రైవేట్ లిమిటెడ్ (క్లుప్తంగా కంపెనీ) కి చెందిన కొన్ని చెక్కులను ఫోర్జరీ చేసినట్లు మరియు సృష్టించినట్లుగా, మేదక్ జిల్లా లోని రామచంద్రాపురం పోలీసు స్టేషనులో, తేది. 25-09-2014న సేవా రామ్ రాజేందర్ సింగ్ అనువారు తొలి సమాచారము ఇచ్చెను. అట్టి సమాచార కర్త మేనేజింగ్ డైరెక్టరు అన్ని చెక్కులు సి.ఎస్.రెడ్డి (రెండవ పిటిషనరు) సంతకము కల్గియుండెననియు మరియు అవి ప్రతివాది-నెంబరు.5చే అబద్ధంగా సృష్టించ బడినవని ఆరోపించబడినది. ఫోర్జరీ చేసిన చెక్కుల యొక్క మొత్తము విలువ రూ.1,98,19,836.00 (ఒక కోటి తొంబై ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు). అటువంటి తొలి సమాచారం అందిన మీదట, 1860

(ఐ.పి.సి) భారతీయ శిక్షా స్మృతి సెక్షన్లు 419, 420, 406, 468 మరియు 471 క్రింద, రామచంద్రా పురం, పోలీసు స్టేషన్ ప్రతివాది నెం.3/ స్టేషన్ హౌజ్ ఆఫీసర్, క్రైమ్ నెంబరు.609/2014 ను నమోదు చేసెను. దర్యాప్తు దశలో, తేది.14-02-2015న, ప్రతివాది నెం.3కు, ఫిర్యాదును మూసివేయవలెను కోరుతూ కంపెనీ జాబు వ్రాసినది. పేర్కొన్న లేఖలో, ప్రతివాది నెం.5 తోపాటుగా, అందరు కంపెనీ డైరక్టర్ల సమాచారం లేకపోవుట వలన ఫిర్యాదులో ఆరోపణలు చేయబడినట్లుగా ఒక అవగాహనకు వచ్చినట్లుగా పేర్కొనబడినది. సమాచార లోపములు తొలగించబడుట వలన, ప్రతివాదికి నెంబరు.3 కి లేఖ ఉద్దేశించబడినది. ఫిర్యాది సేవ రామ్ రాజేందర్ సింగ్ 16-12-2014న చనిపోయినట్లు గాను, ఆ తర్వాత, కంపెనీ డైరెక్టర్లందరు కలసి కూర్చునట్లు మరియు పై లేఖను జారీచేయవలెనని నిర్ణయించుకున్నట్లు అందులో ఇంకనూ పేర్కొనబడినది.

3. పై లేఖ దృష్ట్యా, మొదటి తరగతి అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, సంగారెడ్డి సమక్షమున, (క్లుప్తంగా క్రింది కోర్టు) ప్రాసిక్యూషన్ తరపున సి.ఆర్.పి.సి. సెక్షన్ 216 క్రింద, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఒక పిటిషన్ వేసెను.ఐ.పి.సి. సెక్షన్లు 419, 420, 406, 468, మరియు 471 క్రింద, పోలీసుచే క్రైమ్ నెం.609/2014గా రిజిస్ట్రరు చేయబడినట్లు, కానీ వివాదము కోర్టు వెలుపల రాజీపడినట్లుగా అందులో పేర్కొనబడినది.ఐ.పి.సి., సెక్షన్లు 419, 406 మరియు 420 క్రింద నేరములు రాజీ పడదగినవని గుర్తించబడినవి. ఇరు కక్షిదారులు వివాదమును రాజీ చేసుకొనుటకు సిద్ధమనియు మరియు ఇష్టపడు చుండుట వలన, ఐ.పి.సి. సెక్షన్లు 468 మరియు 471ల క్రింద నేరములను తీసివేయవలెనని అభ్యర్థించారు.

4. సంగారెడ్డి, వివేకవంతులైన మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ తేది.12-09-2015న డాకెట్ ఆర్డర్ జారీ చేయబడినది. పేర్కొన్న ఉత్తర్వులో, నిందితుడు అనగా ప్రతివాది నెం.5, వాస్తవ ఫిర్యాదీ కూడా హాజరైనట్లు పేర్కొనబడినది.ఐ.పి.సి. సెక్షన్లు *468* మరియు 471లను తొలగించుటకు సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాఖలు చేసిన మెమో, దానిని ప్రాతినిధ్యము వహించుటకు వాస్తవ ఫిర్యాది అనగా శ్రీ సి.ఎస్.రెడ్డికి కంపెనీ ఇచ్చిన అధికారాన్ని, స్వీకరించబడినవి. లోక్ అదాలత్ కు అంశము సూచించబడినది.

5. సంగారెడ్డి, లోక్ అదాలత్ 12-09-2015 న అవార్డు జారీ చేసినది. వాస్తవ ఫిర్యాది/ గాయ పడినవారు/బాధితుడు నిందితునితో రాజీపడినట్లు చెప్పబడినది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973, (సి.ఆర్.పి.సి) సెక్షన్ 320 (8) ప్రకారం, ఐ.పి.సి. సెక్షన్లు 419, 420 మరియు 406 క్రింద ఆరోపణల నుండి నిందితుడు (ప్రతివాది నెం.5) విడుదల చేయబడినాడు. నిందితుడు (ప్రతివాది నెం.5) మరియు వాస్తవ ఫిర్యాదిలు ఇద్దరుచే అవార్డులో సంతకములు చేయబడినవి, వారు పోలీసు కాన్ స్టేబుల్ నెం.82చే గుర్తింపబడినారు.

6. అంశము ఈ విధంగా ఉండగా, తేది.12-10-2020న పైన పేర్కొన్నట్లుగా ఉపశమనము కోరుతూ, కంపెనీ మరియు చిన్నమల్లి సత్యనారాయణ రెడ్డి ఈ కోర్టులో ప్రస్తుత రిట్ పిటిషన్ ను వేసినారు. బలపర్చుచున్న ప్రమాణ పత్రం పేరా3లో ప్రతివాది నెంబరు.5 ద్వారా అవార్డు మోసపూరితంగా పొందబడినదని పేర్కొన్నబడినది.ఏ పరిష్కారమునకు రెండవ పిటిషనరుకు కంపెనీ అధికార మివ్వలేదు. అతను వాస్తవ ఫిర్యాది కాదు. 2015 సంవత్సరములో, ప్రతివాది నెం.5 సమక్షములో, కొన్ని పేపర్ల మీద, పోలీసు పిటిషనరు నెంబరు.2 యొక్క సంతకములు తీసుకున్నట్లుగా పేరా నెం.7లో పేర్కొనబడినది.

రెండవ పిటిషనరు లోక్ ఆధాలత్ సమక్షమున ఎన్నడూ హాజరు కాలేదు. తనకు మరియు ప్రతివాది నెంబరు.5కు మధ్య ఎటువంటి రాజీ లేదు. బలపర్చుచున్న ప్రమాణ పత్రము పేరా నెం.9లో, లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డులు, ఐ.పి.సి. సెక్షన్లు 468 మరియు 471ల ప్రస్తావన లేదని పేర్కొనబడినది. మోసము చేయుట ద్వారా లోక్ అదాలత్ అవార్డు పొందబడియున్నందు వలన, కేసును తిరిగి తెరవవాల్సిందిగా, ప్రతివాదులు నెంబరు.2 మరియు నెంబరు.3లకు తేది. 21-09-2020న ఒక నివేదన సమర్పించబడినట్లుగా, చివరిగా, పేరా నెం.11లో పిటిషనరు పేర్కొనెను.

7. ఈ కోర్టు 06.11.2020 నాడు నోటీసు జారీ చేసింది, మరియు తేదీ 12.09.2015 తేదీ నాటి లోక్ అదాలత్ అవార్డును రద్దుచేస్తూ మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది.

8. ప్రతివాది నెంబరు.5, ప్రతి ప్రమాణ పత్రమును, అలాగే స్టే ను తొలగించుటకు మధ్యంతర దరఖాస్తును దాఖలు చేసెను. మధ్యంతర దరఖాస్తు నెం.1/2001లో, పోలీసు అధికారుల సమక్షంలో ప్రతివాది నెం.5 హాజరు కావల్సిన అవసరం ఉన్న సందర్భంలో, సి.ఆర్.పి.సి. సెక్షన్ 41 నిబంధనలును అనుసరించ వల్సియుండునని, ఈ కోర్టు తేది.28-04-2021న ఉత్తర్వు జారీ చేసెను.

9. లోక్ అదాలత్ రికార్డు అందినట్లుగా, తేది.26-08-2021 నాటి ఉత్తర్వు రికార్డు చేసినది.

10. ప్రతివాది నెం.5 ద్వారా మోసం చేయబడినట్లు ప్రస్తుత స్పష్టమైన కేసనియు, తర్వాత, లోక్ అదాలత్ నుండి అవార్డు పొందబడినదనియు, పిటిషనరు యొక్క విద్యావంతుడైన న్యాయవాది తీవ్రంగా వాదించెను. తన వాదనలకు మద్దతుగా, ప్రమాణ పత్రములోని పేరాలు 3, 7, 9, మరియు 11లలో ధృడంగా పేర్కొన్న అంశములను సూచించెను మరియు ఆధారపడెను. అదనంగా, కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు తీర్మానములు కూడా మోసపూరితమైన వేనని ప్రతివాదన చేయుటకు రికార్డులో ఉన్న అనేక పత్రములను కూడా ఆయన సూచించెను. మోసము మరియు తప్పుడు నివేదనలు ఆధారముపై, లోక అదాలత్ యొక్క అవార్డును, భారత రాజ్యాంగము, ఆర్టికల్ 226/227 క్రింద, సవాలు చేయవచ్చువను ప్రతి వాదనకు బలము చేకూర్చుటకు, **భార్గవి కన్ స్ట్రక్షన్స్ మరియు కొత్తకాపు ముత్యం రెడ్డి ఎయిర్ 2017 ఎస్ సి 4428** అను సుప్రీం కోర్టు యొక్క తీర్పుపై ఆయన ఆధారపడెను.

11. ఇది ఒక మోసమునకు చెందు కేసు కనుక, లోక అదాలత్ యొక్క మొత్తం చర్యలు నిష్ఫల మైపోయినవనియు మరియు అటువంటి కేసులో కాలపరిమితి అను ప్రశ్న తలెత్తదనియు విద్యావంతుడైన న్యాయవాది ఇంకా నివేదించెను. అట్టి ప్రతివాదనకు బలపర్చుటకు, **రామ్ చంద్ర సింగ్ మరియు సావిత్రి దేవి (2003) 8 ఎస్ సిసీ 319** సుప్రీం కోర్టు తీర్పులపై ఆయన ఆధారపడెను. ఐ.పి.సి., సెక్షన్లు 468 మరియు 471లు **రాజీపడుటకు వీలు కాని నేరము లైయుండగా, క్రైమ్** నెం.609/2014 నుండి దానిని తొలగించుట కొరకు, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెమో వేయలేకపోయెనని కూడా, పిటిషనరు యొక్క విద్యావంతుడైన న్యాయవాది నివేదించేను.

12. అందు వలన, క్రైమ్ నెంబరు.609/2014లో దర్యాప్తు కొనసాగించుటకు మరియు పూర్తి చేయుటకు మరియు దానికి సహేతుకమైన ముగింపు ఇచ్చుటకు, పోలీసు అధికారులను తత్ఫలితంగా ఆదేశములతో , సవాలు చేయబడిన అవార్డును రద్దు చేయవలెను.

13. ప్రతివాదులు నెం.1,2 మరియు 3ల తరపున హాజరైన విద్యావంతుడైన శ్రీ టి.శ్రీ కాంత్ రెడ్డి, హోమ్ ప్రభుత్వ న్యాయవాది, లోక్ ఆధాలత్ జారీ చేసిన అవార్డులను బలపర్చెను.

14. ప్రతివాది నెం.4/లోక్ అదాలత్ యొక్క, స్టాండింగ్ కౌన్సిల్ మిస్టర్ జె. అనిల్ కుమార్, వాస్తవ ఫిర్యాదీ అనగా పిటిషనర్ నెం.2, లోక్ అదాలత్ తేది నాడు 12-09-2015 హాజరైనట్లుగా, రికార్డు నుండి నివేదించెను. ఆయన, 12-05-2015 నాటి లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డు మరియు అదే విధంగా తేది.14-02-2015 గల కంపెనీ, డైరెక్టర్ల బోర్డు తీర్మానము వైపు మా దృష్టిని తీసుకు వెళ్లేను, మరియు వాస్తవ ఫిర్యాదీ అనగా పిటిషనరు నెం.2 సి.ఎస్.రెడ్డి యొక్క సంతకము రెండు పత్రముల లోనూ ఒక్కటేనని, వాటిని చూసి నివేదించెను.

15. ప్రతివాది నెం.5 తరపున హాజరైన విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది మిస్టర్ దీపక్ భట్టా చార్జి, కంపెనీ డైరెక్టర్ల మధ్య సమాచార లోపము కారణముగా, ఎఫ్.ఐ.ఆర్.లో ఆరోపణలకు కారణమని, ప్రారంభములో, నివేదించెను. మేనేజింగ్ డైరెక్టర్ దురదృష్టవశాత్తు మరణించిన తరువాత, ఇతర డైరెక్టర్లు సమావేశమై, సమస్యను

పరిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నారు. సదభిప్రాయ సూచనగా, మరణించిన మేనేజింగ్ డైరెక్టరు యొక్క కుమారుడు, డైరెక్టర్ల బోర్డు సమావేశంలో భాగస్తునిగా చేయబడినాడు మరియు పర్యవసాన తీర్మానము ఆమోదించబడినది. ఈ వ్యవహారం సామరస్యంగా పరిష్కారమైంది. అయిదు సంవత్సరాల తరువాత ఈ రిట్ పిటిషన్ ను దాఖలు చేయడం జరిగింది. ఆయన అభిప్రాయం ప్రకారం, రిట్ పిటిషన్ దాఖలు చేయుట, ఇది స్పష్టంగా దురుద్దేశములతో చేయబడినది. మోసము వంటి చాలా పరిమితమైన ఆధారములపై, లోక్ ఆధాలత్ యొక్క అవార్డును, భారత రాజ్యాంగము ఆర్టికల్ 226/227 క్రింద సవాలు చేయవచ్చునని అంగీకరిస్తూనే, కానీ, అటువంటి సవాలు చేయుట ఎటువంటి అసంబద్ధమైన జాప్యము లేకుండా ఉండవలెనని ఆయన నివేదించెను. ప్రస్తుత కేసులో, లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డును సవాలు చేయుటలో, ఐదు సంవత్సరముల జాప్యత ఉన్నది.

16. త్రీదీప్ కుమార్ దిండిగల్ మరియు వెస్ట్ **బెంగాల్** (2009) 1 ఎస్ సి సీ 768 **లో సుప్రీం కోర్టు యొక్క తీర్పును సూచించు, భారత** రాజ్యాంగం, పరిశ్చేధము 226 క్రింద హైకోర్టు తన వివేచనధికార పరిధిని వినియోగించుటకు తిరస్కరించుటకు, మితిమీరిన జాప్యతతో చేపట్టు రిట్ చర్యలు ఒక మంచి కారణమని, విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది సమర్పించారు.

17. అందువలన, రిట్ పిటిషన్ ఖర్చులతో కొట్టి వేయవలెనని, అతను నివేదించెను.

18. కక్షిదారుల విద్యావంతులైన న్యాయవాదుల విన్నపములను కోర్టు తగిన పరిగణనలోకి తీసుకుంది. మేము రికార్డులోని సాక్ష్యములను జాగ్రతగా పరిశీలించినాము.

19. 12-09-2015న లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డు యొక్క చట్టబద్ధత మరియు చెల్లుబాటును సవాలు చేయుచున్న రిట్ యొక్క ముఖ్యాంశము. అవార్డు జారీ చేసినప్పుడు, వాస్తవ ఫిర్యాదీయైన పిటిషనరు నెంబరు.2 లోక్ అదాలత్ సమక్షమున హాజరకానందు వలన, మోసగించుట ద్వారా, అది పొందబడినదను ఆధారముపై ఈ సవాలు చేయబడినది.

20. అంశములోని ఈ దృక్పధమును ఉద్దేశించే ముందు పైన పేర్కొన్న వాస్తవ కధనాన్ని సంక్షిప్తంగా మేము పునరావృతం చేసుకొనెదము.

21. అప్పటి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చే 25-09-2014న, ప్రతివాది నెం.5 పై, ఫోర్జరీ మరియు మోసములను ఆరోపించుచూ తొలి సమాచారము ఇవ్వబడినట్లుగా మేము గుర్తించినాము. తొలి సమాచారం ఆధారంగా, ఐ.పి.సి., సెక్షన్లు 419, 420,406, 408 మరియు 471 క్రింద రామచంద్రాపురం పోలీసు స్టేషన్ క్రైమ్ నెం.609/2014 గా నమోదు చేసెను.

22. దర్యాప్తు దశలో, వారు వివాదమును సఖ్యతలో పరిష్కరించుకునట్లు మరియు అందువలన పోలీసు అధికారులను క్రైమ్ నెంబరు.609/2014 కేసును ముగించవలెనని కోరుతూ, 14-02-2015న, ప్రతివాది నెంబరు.3/ స్టేషన్ హౌస్ ఆఫీసర్, రామచంద్రాపురం పోలీసు స్టేషనులో కంపెనీ, దరఖాస్తును వేసేను. సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్, క్రింది కోర్టులో కక్షిదారులు అంశమును రాజీ పడినందున, మొదటి సమాచారములో ఐ.పి.సి.సెక్షన్లు 468 మరియు 47లను తొలగించవలెనని కోరుతూ 12-

09-2015న, సి.ఆర్.పి.సి. సెక్షన్ 216 క్రింద, దరఖాస్తు వేసెను. ఇతర సెక్షన్లైన, సెక్షన్లు 419, 420 మరియు 406లు రాజీ పడదగినవని, పేర్కొనబడినది. అటువంటి దరఖాస్తుపై , తేది.12-09-2015ల ఉత్తర్వును క్రింది కోర్టు జారీ చేసెను. ఈ ఉత్తర్వు అవసరమైనది కనుక, మొత్తంగాక్రింద ఉదహరించబడినది:

> "నిందితుడు హాజరైనాడు. వాస్తవ ఫిర్యాదీ హాజరైనాడు. విద్యావంతుడైన ఎ.పి.పి. ఐ.పి.సి.,సెక్షన్లు 468,471 లను తొలగించుటకు మెమో దాఖలు చేసెను మరియు శ్రీ.సి.ఎస్. రెడ్డిని ప్రాతినిధ్యము వహించుటకు వాస్తవ ఫిర్యాదికి, కంపెనీ అధికార మిచ్చెను. అనుకూలంగా స్వీకరించబడినది. అంశము లోక్ అదాలత్ కు పంపబడినది. "

23. పైన పేర్కొనబడిన ఉత్తర్వు యొక్క పరిశీలన, నిందితుని యొక్క అదేవిధంగా వాస్తవ ఫిర్యాదీ యొక్క హాజరును క్రింది కోర్టు రికార్డు చేసినట్లు తెలియ చేయును. ఐ.పి.సి. సెక్షన్లు 468 మరియు 471ల యొక్క తొలగింపు కొరకు సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెమో వేసినట్లు మరియు వాస్తవ ఫిర్యాదికి కంపెనీ అధికారమిచ్చుటకు, కూడా క్రింది కోర్టు గుర్తించినది. మెమోతో పాటు అధికారాన్ని కూడా క్రింది కోర్టు అనుమతించింది.ఆ తర్వాత, అంశము లోక్ అదాలత్ కు పంపబడినది, అదే రోజున అనగా 12-09-2015 నిర్వహించబడినది. లోక్ అదాలత్ నందు 12-09-2015న అవార్డు జారీ చేయబడినది. తెలుగు బాషలో ఉన్న అసలు అవార్డు కాపీలో, నిందితుడు (ప్రతివాది నెం.5) మరియు వాస్తవ ఫిర్యాదీ (పిటిషనరు నెంబరు.2) యొక్క పేర్లను మేము కనుగొన్నాము. ఇద్దరీ సంతకములున్నవి మరియు ఇద్దరూ, పోలీసు *కానిస్టేబుల్* నెం.82చే గుర్తించబడినట్లు పేర్కొనబడినది.

24. విచారణ క్రమంలో, లోక్ అదాలత్ అవార్డులో కనుపించుచున్న వాస్తవ ఫిర్యాదీ యొక్క సంతకము, అదే విధంగా తేది.14-02-2015. కంపెనీ డైరెక్టర్ల బోర్డు తీర్మానంలోనిది ఒకే విధంగా ఉండుటను, లీగల్ సర్వీసుల అధారిటీ యొక్కవిద్యావంతుడైన స్టాండింగ్ కౌన్సిల్ మా దృష్టికి తీసుకు వచ్చెను, దాని వలన అంశమును రాజీ పడుటకు నిర్ణయించబడినది. మూలములు కంటి సంతకములు ఒకేలా ఉన్నప్పటికీ, కేవలం అది మాత్రమే నిశ్చయ పర్చే అంశం కాదు.

25. సి.ఆర్.పి.సి సెక్షన్ 216 ఆరోపణను మార్చుటకు కోర్టుకు అధికారము నిచ్చును. తీర్పు చెప్పుటకు ముందు ఏ సమయంలోనైనా అందులోని సబ్-సెక్షన్ (1) ప్రకారం ఏ కోర్టు ఐనా మార్చవచ్చును లేక ఏ మార్పునైనా చేర్చవచ్చును. పైన చెప్పిన నిబంధన క్రింద, ఎఫ్.ఐ.ఆర్.లోని ఐ.పి.సి. సెక్షన్లు 468 మరియు 471లను తొలగించుటకు, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా పిటిషను దాఖలు చేయబడినది. తేది.12-09-2015 డాకెట్ ఉత్తర్వు ద్వారా, క్రింది కోర్టు పైన పేర్కొన సెక్షన్లను తీసివేయుటకు అనుమతించెను. మేము పరిశీలించినట్లుగా, మిగతా సెక్షన్లు రాజీ పడుటకు వీలున్నది. ఆ ప్రకారంగా, అంశము లోక్ అదాలత్ కు పంపబడినది, రాజీపై అంశము అక్కడ రాజీపై పరిష్కరించబడినది.

26. లోక్ అదాలత్ అవార్డు తేది.12-09-2015. ఐదు సంవత్సరముల కంటే ఎక్కువ కాలం తర్వాత, మోసము జరిగిందని అరిపించుచూ, దానిని సవాలు చేయుచూ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది. మోసము వంటి అతి చిన్న పరిమితమైన ఆధారములపై, భారత రాజ్యాంగము, ఆర్టికల్ 226/227 క్రింద చర్యలలో లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డును విమర్శించవచ్చు నను నది నిస్సందేహంగా నిజము. అన్నీ చర్యలను

మోసము నిష్ఫలము చేయుననునది కూడా సత్యమే. మోసము కనుక ఉన్నట్లైతే కోర్టు యొక్క అన్ని ఉత్తర్వులు మరియు తీర్పులు వ్యర్థమై పోవును. సుప్రీం కోర్టుచే ప్రతిపాదించబడిన, రామ్ చంద్ర సింగ్ (పైన పేర్కొన 2వ) తీర్పులో చట్టము నిర్ధారించినట్లుగా, మోసము మరియు న్యాయము రెండు కలసి ఉండవు అని అనుటలో ఏ వివాదము లేదు. కానీ, **హయస్ రాయ్ మఖీజా మరియు పుష్పరాణి జైను** (2017) 2 ఎస్ సి సి 797 లో సుప్రీం కోర్టు వివరించినట్లుగా, కేవలం మోసమును ఆరోపణ సరిపోదు. మోసం జరిగినట్లు **నిర్ధిష్టంగా వాదించుటే కాకుండా**, సాక్ష్యము ద్వారా ప్రధానముగా ఆరోపణ చేసిన వ్యక్తి ద్వారా కూడా నిరూపించవల్సి యుండును. మోసం చేయాలను ఉద్ధేశముతో కలసినట్టి సాక్ష్యము తర్వాత **మాత్రమే , మోసము నిరూపణ నిర్ణయమునకు చేరవచ్చును.** సాక్ష్యము **మరియు** మోసము చేయాలను ఉద్ధేశము లేకుండా కేవలం మోసమను వట్టి ఆరోపణ, ఒక కక్షిదారుడు పొందిన డిక్రీని మోసపూరితమైనదని చేయ జాలదు. మోసమను దానికి చట్టంలో ఒక నిర్ధిష్ట అర్ధమున్నది. అది నిరూపించబడాలి, కేవలం ఆరోపించుట మరియు ఊహించుట ద్వారా మాత్రం కాదు. మోసం చేయాలంటే, మోసం చేయాలనే ఉద్దేశం ఉండాలి, సాక్ష్యము నడిపించాలి, ఆ తరువాత, మోసం నిరూపించబడాలి. కేవలం ఆరోపణలు, ఊహించడం ద్వారా మోసం యొక్క నిర్ధారణకు రాలేము.

27. అందు వలన, మోసమునకు చెందు కేసులో, కాలము ప్రధానమైనది. పిటిషనర్లు ఆరోపించిన మోసము, దర్యాప్తు ముగింపుకు దారి తీస్తున్నప్పుడు, ఈ అంశమును వారు అతి త్వరిత కాలములో లేవనెత్తవలసి ఉన్నది. కానీ, బలపర్చుచున్న ప్రమాణ పత్రంలో, రిట్ పిటిషను దాఖలు చేయుటలో ఐదు సంవత్సరముల మితిమీరిన జాప్యమునకు ఎటువంటి వివరణను మేము కనుగొన లేదు. జాప్యతకు ఏమైనా సంజాయిషీ ఉన్నదాయను ప్రశ్నను, పిటిషనరు యొక్క న్యాయవాది, వేసినప్పుడు, 1963 పరిమితి చట్టంలోని , నిబంధనలు రిట్

చర్యలకు వర్తించవని, ఆయన నివేదించారు.దీనికి అదనంగా, ఇది మోసానికి చెందిన కేసు ఐనందు వలన, కాలపరిమితి ప్రశ్న తలెత్తదని ఆయన నివేదించెను.

28. పిటిషనర్ల తరపున చేయబడిన అటువంటి తొందర పాటు నివేదనలను మేము అంగీకరించ వచ్చునాయని మా భయము.

29. మొదటిగా, మోసమును ఆరోపణ, నిర్ధిష్టంగా వాదించబడుటే కాక, మోసము చేయాలను స్పష్టమైన ఉద్దేశ్యం కూడా తప్పక నిరూపించబడవలెను. రెండవది, మోసమును ఆరోపించు కక్షిదారుడు, అర్హత గల ఫోరంను అత్యంత త్వరగా ఆశ్రయించవలెను. బల పర్చుచున్న ప్రమాణ పత్రము నుండి గానీ, ప్రస్తుత రిట్ పిటిషన్ వేయుటకు పిటిషనర్లను అధీకృతం చేస్తూ, డైరెక్టర్లు బోర్డు యొక్క తీర్మానముతో పాటు రికార్డులో ప్రవేశ పెట్టబడిన సాక్ష్యముల రెండింటి నుండి, అవార్డు జారీ చేసిన ఐదు సంవత్సరములు కన్నా ఎక్కువ కాలం తర్వాత రిట్ పిటిషన్ వేయుటకు తేది.07-09-2020న మాత్రమే నిర్ణయము తీసుకున్నట్లు మేము కనుగొన్నాము. ఆ తర్వాత, తేది.19-09-2020న ప్రతివాది నెం.2 సమక్షమున విన్నపము సమర్పించబడినది. అందువలన, రిట్ కోర్టును ఆశ్రయించుటలో, స్పష్టమైన జాప్యత మరియు లోపములు పిటిషనర్లు పక్షములో ఉన్నవి, అవి వాటంతట అనే ఎటువంటి వినేచనా పూర్వక ఉపశమనమునకు వారిని అనర్హులు చేయును. చివరిగా, తేది.12-09-2015 నాటి డాకెట్ ఉత్తర్వు ద్వారా, క్రింది కోర్టు, సి.ఆర్. నెం.609/2014 నుండి ఐ.పి.సి. సెక్షన్లు 468, మరియు 471లను తొలగింపును కోరిన సహాయ ప్రాసిక్యూటర్ యొక్క ప్రార్ధనను ఆమోదించెను. ఈ ఉత్తర్వును పిటిషనరు సవాలు చేయలేదు. ఈ ఉత్తర్వు జారీ ఐన తర్వాత వివాదమును లోక్ అదాలత్ కు పంపబడినది. మిగిలిన మూడు సెక్షన్లు రాజీ పడుటకు విలున్నవి, మరియు పార్టీలు రాజీ పడినందున, లోక్ అదాలత్ తదను గుణమైన

అవార్డును జారీ చేసినది. తేది.12-09-2015 క్రింది కోర్టు ముందు అదేవిధంగా లోక్ అదాలత్ ముందు వాస్తవ ఫిర్యాదీ యొక్క హాజరీయైన వాస్తవంతో పాటుగా హోమ్ శాఖ ప్రభుత్వ న్యాయవాది మరియు లీగల్ సర్వీసెస్ ఆథారిటికి చెందిన విద్యావంతుడైన స్టాండింగ్ కౌన్సిలు, ఇద్దరు, లోక్ అదాలత్ జారీ చేసిన అవార్డును బలపర్చినారు. వాస్తవానికి దిగువ కోర్టు 12.09.2015 న వాస్తవ ఫిర్యాదుదారుని హాజరరీని నమోదు చేసింది.ఒక కోర్టు చర్యల నిజాయితీ, శుద్ధత, ప్రామాణికతలపై సందిగ్ధత ఎప్పుడు ఉండును. కోర్టు చర్యలపై పిటిషనర్లకు ఏమైనా సందేహమున్నట్లయితే అవసరమైన మార్పులు గురించి, చెప్పబడిన కోర్టుకు వెళ్లు స్వేచ్ఛ వారికి ఎప్పుడు ఉండును, కానీ అట్లు చేయుటలో వారు విఫలమైనారు.

30. అందువలన, కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులల్లో మా యొక్క పరిగణించబడిన అభిప్రాయములో, లోక్ అధాలత్ జారీ చేసిన అవార్డులో జోక్యము చేసుకొనుట, అది కూడా, ఐదు సంవత్సరముల కాలము తర్వాత, అది పూర్తిగా అన్యాయమైనది మరియు అ ధర్మబద్ధమైనది ఉండును అని మేము భావిస్తున్నాము.లోక్ అదాలత్ అవార్డుకు అత్యంత పవిత్రత జత చేయబడినది, అంత సులువుగా అందులో జోక్యము కలుగ చేసుకొను వీలులేదు.

31. ఈ దశలు, రిట్ పిటిషన్ బలపర్చుచున్న ప్రమాణ పత్రములో నెం.2 ప్రమాణం చేయలేదని మనం చెప్పవచ్చును. తేది.12-09-2015న లోక్ అదాలత్ సమక్షములో, పిటిషన్ నెం.2 యొక్క గైర్హజరికి సంబంధించి, బలపర్చుచున్న ప్రమాణ పత్రములోయి పేరా నెం.లు2, 3, 7, 9, మరియు 11లోని వాంగ్మూలములో ప్రమాణము చేసిన జెట్టి కృష్ణా రెడ్డి, పై వాజ్మూలములోని నిజాన్ని రూడి పర్చలేక పోయెను. తేది. 12-

09-2015న వాస్తవ ఫిర్యాదీ (పిటిషనరు నెం.2) యొక్క హాజరిని, ప్రాజ్ఞ క్రింది కోర్టు రికార్డు చేసినదను వాస్తవము, అదే తేదీన లోక్ అదాలత్ అవార్డు కూడా జారీయైన దనునది, వాస్తవ ఫిర్యాదీ (పిటిషన్ నెం.2) 12-09-2015న లోక్ అదాలత్ సమక్షమున హాజరై నట్టి వాస్తవమునకు స్పష్టమైన సూచకము తేది.12-09-2015న లోక్ అదాలత్ సమక్షములో, పిటిషన్ నెం.2 యొక్క గైర్హాజరికి సంబంధించి, బలపర్చుచున్న ప్రమాణ పత్రములో ఈ పేరా నెం.లు2, 3, 7, 9, మరియు 11లోని వాంగ్మూలములో ప్రమాణము చేసిన జెట్టి కృష్ణా రెడ్డి, పై వాఙ్మూలములోని నిజాన్ని రూఢి పర్చలేక పోయెను. తేది. 12-09-2015న వాస్తవ ఫిర్యాదీ (పిటిషనరు నెం.2) యొక్క హజరీని, ప్రాజ్ఞ క్రింది కోర్టు రికార్డు చేసినదను వాస్తవము, అదే తేదీన లోక్ అదాలత్ అవార్డు కూడా జారీయైన దనునది, వాస్తవ ఫిర్యాదీ (పిటిషన్ నెం.2) 12-09-2015న లోక్ అదాలత్ సమక్షమున హాజరై నట్టి వాస్తవమునకు స్పష్టముగా సూచిస్తుంది.

32. పైన పేర్కొన్న దృష్ట్యా, రిట్ పిటిషన్ను స్వీకరించుటకు మేము సుముఖంగా లేము. అ ప్రకారంగా, రిట్ పిటిషన్ కొట్టివేయబడినది. గతంలో జారియైన అన్ని మధ్యంతర ఉత్తర్వులు తొలగించబడినవి. సంబంధిత మధ్యంతర దరఖాస్తులు పరిష్కరించబడినవి.

33. లోక్ అదాలత్ రికార్డులను రిజిస్ట్రీ తిరిగి ఇచ్చి వేయవలెను.

34. ఎలాంటి ఖర్చులు లేవు.

ఉజ్జల్ భుయాన్, న్యాయమూర్తి

పి.మాధవి దేవి, న్యాయమూర్తి

తేదీ;15.12.2021